నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 22 మే 2024 పేజీలు 8

### గోవుల అక్రమ రవాణా గోవధ నివారణకు
## జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్టుల ఏర్పాటు
### జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవద, గోహత్యను



చేయకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యుల సమక్షంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశాల మేరకు గోవుల అక్రమ రవాణా మరియు గోవధ నివారణ చర్యలో భాగంగా కృష్ణా జిల్లా అడిషనల్ ఎస్పీ జి వెంకటేశ్వరరావు, జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం గోవుల అక్రమ రవాణా నివారణ చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్టులను తరువాయి 2లో..

### దొంగే దొంగదొంగ అన్నట్లుగా
## బోండా ఉమా మాటలు
### ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ : దొంగే దొంగ దొంగ అన్నట్లుగా బోండా ఉమా మాట్లాడుతున్నది ఉందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వైసిపి నాయకుల వల్ల ఐపీఎస్



అధికారులు సస్పెండ్ అయ్యారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలకు పల్నాడు ఎస్పి బిందు మాధవ్ కావలసిన వ్యక్తి కాదా అని ప్రశ్నించారు. బిజెపితో పొత్తు పెట్టుకుందే ఎన్నికల కమిషన్ ద్వారా తమకు కావలసిన వ్యక్తులను నియమించుకోవడానికేనన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. పల్నాడులో అంతకు ముందు ఉన్న ఎస్పీ పై నిరాదరణ ఆరోపణలు చేసి తమకు కావలసిన బిందు మాధవ్‌ని ఎస్పీగా వచ్చేలా చేశారన్నారు. శ్రీకృష్ణదేవ తరువాయి 2లో..

## డీవీఆర్ కాలనీలో కార్డాన్ అండ్ సెర్చ్
### అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతున్న ఏసిపి రవి కిరణ్

నందిగామ, మే 21, మేజర్ న్యూస్:విజయవాడ కమిషనరేట్ సీపీ ఉత్తర్వుల మేరకు, డీసీపీ ఆదేశాల పై నందిగామ ఏసీపీ, సీసీఎస్ ఏసీపీ ఆధ్వర్యంలో నందిగామ పరిధిలో గల డివిఆర్ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి, ఎటువంటి డాక్యుమెంట్స్ లేని వాహనాలను సీజ్ చేశారు మరియు అనుమానితులను అదుపులో తీసుకొని ఐరిష్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి రవి కిరణ్ మాట్లాడుతూ పట్టణ పోలీస్ స్టేషన్ లిమిట్స్



గల డివిఆర్ కాలనీలో ఈరోజు తెల్లవారుజామున కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించమని దాదాపు 500 ఇల్లు తనిఖీ చేసామని అదే విధంగా ఎటువంటి రికార్డు లేని 27 బైకులు 22 ఆటో స్వాధీనం చేసుకున్నామని అదే విధంగా ఐరిష్ మొబైల్ ద్వారా 72 మంది అనుమానితులను తనిఖీ చేశామని వారిలో ఆరుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని వారు పలు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారని ఏసీపీ తెలిపారు.రాబోయే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ తర్వాత కూడా ఎటువంటి అసాంఘిక సంఘటనలు



జరగకుండా ఉండటానికి కూడా ముందస్తు జాగ్రత్తగా కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేశామని 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలందరూ ఒకే చోట ఎక్కువగా ఉండకూడదు అదేవిధంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఇరు పార్టీలు కవ్వింపు చర్యలకు పాల్పడకూడదు అని కోరుతున్నాను.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ తర్వాత కూడా ప్రశాంతంగా ఉండాలని దానిలో భాగంగానే ఈరోజు కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేశామని ఏసీపీ తెలిపారు.ఈ సెర్చ్ ఆపరేషన్ లో నందిగామ సీఐ హనీష్ ఎస్సైలు పండు దొర దుర్గా మహేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా ముగిసిన
## శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

పెడన మేజర్ న్యూస్ పట్టణంలో వేంచేసి ఉన్న ఆర్యవైశ్య కులస్తుల దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి అని ఆ సంఘం అధ్యక్షులు కొల్లూరు చిన్న తెలిపారు. ఈ మేరకు అమ్మవారి ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో అమ్మవారికి పుష్పాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ శ్రీ వాసవి మాత అమ్మవారి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయని చివరి రోజున ఆలయంలో మహిళలచే సామూహిక పుష్పాభిషేకం నిర్వహించామని అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు . తెల్లవారుజామునుండే అమ్మవారికి ప్రత్యేక పూజారి కార్యక్రమాలు నిర్వహించామన్నారు పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు గులాబీలు, చామంతులు, మల్లెలు, కాగడా మల్లెలు, బ్లూ, పసుపు చామంతులు మొదలగునవి 108 కిలోలు పూలతో శ్రీ వాసవి మాతకు పుష్పాభిషేకం (పుష్పయాగం) పూజా కార్యక్రమాన్ని 125 మంది మహిళా భక్తులు, పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారని పేర్కొన్నారు. శ్రీ వాసవి క్షేత్రం



నిర్మాణం జరిగిన 50 సంవత్సరాలలో తొలిసారి మహా పుష్పాభిషేకం నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు ఆలపించిన భక్తి పాటలు పలువురు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు, కొల్లిపర నరసింహారావు ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యదర్శి జవాజి నాగు ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ ఆర్థిక సలహాదారులు సమయమంతుల ముత్యాలరావు కార్యవర్గ సభ్యులు దేసు శ్రీనివాస్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద, కొల్లూరి మంజులత అధ్యక్షులు తమ్మన లక్ష్మీ తయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ, మామిడి రేణుక, పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





### ప్రతి వారం
## ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమీక్ష
### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లాలో అమలయ్యే వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలు ప్రతి వారం సమీక్షిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అనుబంధ శాఖల అధికారులతో మంగళవారం కలెక్టర్ సమావేశం నిర్వహించి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పి హెచ్ సి ల పనితీరు, ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. తొలుత జిల్లా వైద్య ఆరోగ్య




శాఖ అధికారి డాక్టర్ జే గీతా బాయి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు 49 పి హెచ్ సి లు, మచిలీపట్నంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, గుడివాడలో ఏరియా ఆసుపత్రి, 13 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, గ్రామాల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వాటిల్లో పని చేసే వైద్యులు, సిబ్బంది, ఖాళీల వివరాలు కలెక్టరు కు వివరించారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు వాటి ప్రగతి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలయ్యాక వైద్య ఆరోగ్యశాఖ వాటి అనుబంధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై క్షేత్రస్థాయి సిబ్బందితో ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించాలని సంబంధిత వైద్యాధికారులకు సూచిస్తూ, తాను ప్రతి వారం వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షిస్తానని అన్నారు. ముఖ్యంగా వైద్య తరువాయి 2లో..

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గన్నవరం,మే21, మేజర్‌న్యూస్:విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి ఆర్టీసీ ఫీడర్ ఈ రోజు ఉదయం 7:00 నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.



హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు... హరిజనవాడ, గ్యాస్ కంపెనీ ఏరియా, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, విద్యానగర్, శ్రీనగర్ కాలనీ, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, గాంధీ బొమ్మ సెంటర్, బుద్ధ వరం రోడ్డు, గౌడ్ పేట, ఎండిఓ ఆఫీస్ ఏరియా, మదర్ తెరిసా కాలనీ, మల్లికార్జున స్కూల్ రోడ్డు, ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

## చెత్తని తీయాలని వెల్లువెత్తుతున్న నిరసనలు

నందిగామ, మే 21, మేజర్ న్యూస్: పట్టణంలో 14 వ వార్డు నెహ్రూ నగర్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో మున్సిపల్ శానిటేషన్ అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల నెలల తరబడి చెత్తతో నిండిపోతుంది. రోజులో తరబడి



చెత్త పేర్కోవడంతో చుట్టుపక్కల నివసించే ప్రజలు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. గతంలో పత్రికల్లో సమస్య వెలువెత్తున సమయంలో నామ్ కె వాస్తే శుభ్రం చేసి చేతులు దులుపుకుంటున్నారు. చెత్తను తీసుకెళ్లకుండా అక్కడ తగలపెట్టడం వల్ల చుట్టుపక్కల వారు ఆ పొగ తీర్చుడం వలన వ్యాధులకు గురవుతున్నారు. వెంటనే మున్సిపల్ శాఖ వారు స్పందించి పేర్కుపోయిన చెత్తను తీసి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంగా కోరుతున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## ప్రత్యేక చెక్ పోస్టుల ఏర్పాటు

ఏర్పాటు చేయడం జరిగిం దని, అదేవిధంగా స్పెషల్ టీం ను ఏర్పాటు చేసి కబేళాలు మరియు గోవధకు ఆస్కారం ఉన్న ఇతర ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా హైకోర్టు వారి ఉత్తర్వులను ఉల్లంఘించిన యెడల అట్టి వారిపై ఆంధ్రప్రదేశ్ గోవధ నిర్మూలన జంతుసంరక్షణ చట్టం- 1977, జంతు రవాణా నిబంధల చట్టం - 1978, జంతు రవాణా (సవరణ) నిబంధనలు-2001 జంతువధ శాలలు నిబంధనలు - 2001 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. అదేవిధంగా గోవుల అక్రమ రవాణా మరియు గోవధకు సంబంధించిన సమాచారం తెలిసిన యెడల వెంటనే డయల్-100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

## బొండా ఉమా మాటలు

రాయలకు అనుకూలమైన బిందు మాధవ్ ఎస్పీగా వచ్చిన తర్వాతే పల్నాడులో ఘర్షణలు చోటు చేసుకున్న విషయాన్ని బోండా ఉమ మర్చిపోకూడదన్నారు. అలాగే తిరుపతిలోనూ అనేకచోట్ల ఎన్నికల కమిషన్ ద్వారా తమకు కావలసిన వ్యక్తులను నియామకాలు చేయించుకొని ఘర్షణ సృష్టించింది టిడిపి నాయకులని వెల్లంపల్లి విమర్శించారు. వారే ఘర్షణ సృష్టించి ఆరోపణలు మాత్రం వైసిపి పై చేయటం విడ్డూరమన్నారు. బోండా ఉమా లాంటి నాయకులు వాస్తవాలను వక్రీకరించినంత మాత్రాన అవి వాస్తవాలు కాకుండా పోవని ఆయన అన్నారు. టిడిపి నాయకులు తమకు కావాల్సిన పోలీస్ అధికారులను నియమించుకున్న ప్రాంతాలలోనే ఘర్షణలు జరిగాయని, రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో ఎక్కడా గొడవలు జరగలేదంటేనే టీడీపీ కుట్రలు బయటపడ్డాయన్నారు.

## ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమీక్ష

సిబ్బంది క్యాడర్ వారీగా నిర్వర్తించాల్సిన విధులు, వారి పరిధిలో పారామీటర్లు వాటికి సంబంధించిన మొబైల్ యాప్, సాధించాల్సిన ప్రగతి గురించి జూన్ 18న సమావేశం నిర్వహించి సమీక్షిస్తామన్నారు. ఈలోగా ఆయా సిబ్బంది కేడర్ వారీగా జాబ్ చార్టులు, వారికి నిర్దేశించిన విధుల గురించి ప్రణాళిక రూపొందించి పి పి టి సిద్ధం చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. ఏవైనా కోర్టు కేసులు ఉంటే కోర్టు ధిక్కరణకు అవకాశం లేకుండా ఎలాంటి ఆలస్యం కాకుండా సకాలంలో కౌంటర్లు వేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, టి బి, మలేరియా తదితర వైద్య విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తారా ?

నందిగామ,మే21,మేజర్‌న్యూస్: మండలం లోని లింగాలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరణాల మహోత్సవాలకు ఆలయం విద్యుత్ దీపాలతో సర్వాంగసంద్రంగా ముస్తాబయింది, బుధవారం నుండి ప్రారంభం కామన్న శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరణాల మహోత్సవానికి సంబంధించి ఏర్పాట్లపై ఆలయ ఈవో ఫణికుమార్ గ్రామసభ నిర్వహించారు, శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి రథోత్సవానికి రథం ఏర్పాటు పై లాటరీ విధానాల్లో 27 మంది పాల్గొనగా శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి ఆలయ అభివృద్ధికి హితోదకంగా సహాయ సహకారాలు అందించినగ్రామానికి చెందిన కొల్లూరు వెంకటేశ్వరరావు కుమారుడు కొల్లూరు సత్యనారాయణ కు దక్కగా సోదరుడైన ప్రముఖ కిడ్నీ వైద్యుడు డాక్టర్ కొల్లూరు గురునాథం కుటుంబ సభ్యులు అమ్మవారి కృపతో మాకు అమ్మవారి సేవ దక్కిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు, గ్రామ సభలో ఎన్నో ఏళ్లుగా ఆచార ప్రకారం దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలకు లోబడిఅమ్మవారి గద్ద దింపే కార్యక్రమమును అమ్మవారి మెట్టినిల్లు వారైనా చిరుమామిళ్ల కుటుంబ సభ్యులకు ఈవో ప్రతి పాదన చేశారు, దీనిపై గ్రామ సర్పంచ్ బొల్లినేని పద్మజా భర్త అధికార పార్టీ నాయకుడు బొల్లినేని శ్రీనివాసరావు అమ్మవారి గద్య దింపే హక్కు చిరుమామిళ్ల కుటుంబ సభ్యులకు లేదను అంటూనే మెట్టినిల్లుతో పాటు పుట్టింటివారైనా



పలనాడు జిల్లా దుర్గి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన దిగుమతి వారికి కూడా అవకాశాన్ని కల్పించాలని తెలిపారు. ఈ విషయంపై ఈవో అమ్మవారి పుట్టింటి వారికి సమాచారాన్ని అందజేశానని ఆనవాయితీ ప్రకారం అమ్మవారి గద్దె దింపే కార్యక్రమం మెట్టినిల్లు వారు చేస్తున్నారని తెలిపినట్టు సమాచారం, కానీ శ్రీ లక్ష్మీ పేరంటాలు అమ్మవారి గద్దె దింపే కార్యక్రమం పై ఈవో ఫణి కుమార్ కు గ్రామ నాయకుడు బొల్లినేని శ్రీనివాస మధ్య కొద్దిపాటి మాటలతో కూడిన వివాదం జరిగింది, ఆనవాయితీ ప్రకారం ఉత్సవాలు నిర్వహిస్తామంటూ ఈవో సమాధానపరిచారు, కాగా అమ్మవారి తిరణాలలో గ్రామ నాయకుడు బొల్లినేని శ్రీనివాసరావు తన సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రతి విషయాన్ని రాజకీయం కోణంలో చూడకూడదని, అమ్మవారి సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు భక్తులు తమ మనోభావాన్ని వ్యక్తపరుస్తున్నారు, అమ్మవారి తిరణాల ఉత్సవంలో అమ్మవారి గద్దె దింపే కార్యక్రమం, రథోత్సవం, అమ్మవారి ఊయల సేవ వంటి పలు అంశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నడుమ ఉత్సవాలు నిర్వహించేలా నందిగామ ఏసిపి రవికిరణ్, నందిగామ సిఐ హనీష్, పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నారు, దేవాదాయ , రెవిన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో అమ్మవారి తిరణాలు భక్తి భావం ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాటు పర్యవేక్షణ చేస్తున్నారు.

## నకిరేకల్ లో సేంద్రియ మామిడి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ఆదర్శరైతు 'ఆళ్ళ'

హనుమాన్ జంక్షన్, మే 21, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండజిల్లా నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామంలో కొరిటాల వెంకట గౌతమ్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రియ పద్ధతిలో ఎకరానికి 400 మొక్కల చొప్పున హైడెన్సిటీతో సాగుచేసి పండించిన కేసర, బంగినపల్లి, హిమాయత్, చిన్నరసం, సువర్ణరేఖ తదితర మామిడి రకాలను పండించుచున్నారు. వారి



ఆహ్వానం మేరకు మొదటి పంటగా వచ్చిన ఈ మామిడి పండ్లను క్షేత్రస్థాయిలో ఆదర్శ రైతు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ప్రముఖ డ్రాగన్ ఫ్రూట్ రైతు తుమ్మల ఉదయ్ తదితరులు పరిశీలించారు. అనంతరం వారు ఇదే విషయమై మాట్లాడుతూ గోఆధారంగా పంచగవ్య, జీవామృతం, ఘనామృతం, వర్మీ కంపోస్ట్ తదితర పద్దతులు ఉపయోగించి 30ఎకరాలలో ఈ మామిడి రకాలను సాగు చేస్తున్నారని, ఈ వ్యవసాయ క్షేత్రంలో కేవలం 2అంగుళాలు డెలివరీ ఉన్ననూ అన్ని సబ్ మెర్సిబుల్ గొట్టపు పంపుసెట్లనూ ఒక ఫామ్ పాండ్ కు అనుసంధానం చేసి, అక్కడినుండి ఇన్'లైన్ డ్రిప్ ద్వారా మొక్కల వేరు వ్యవస్థకు అతిదగ్గరగా ద్రవరూపంలో ఎరువులను అందించటంవల్ల నాటిన నాలుగు సంవత్సరాల్లోనే ప్రతి చెట్టుకూ 25కేజీల నుండి 50కేజీల వరకు అధిక దిగుబడి రావటం గమనించామని, నీటి వృధాను అరికట్టి తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించటం భావితరాలకు ఆదర్శమని, మరియు విన్నూతన పద్ధతిలో ఒకే తల్లిమామిడి చెట్టుకు గ్రాఫ్టింగ్ చేసి 5రకాలైన బంగినపల్లి, చిన్నరసం, కేసర, సువర్ణరేఖ, చెరుకురసం తదితర మామిడి కాయలను కాయించటం మేం గమనించామని ఇది రైతు చరిత్రలో కొత్త అధ్యాయం అని, మామిడి పండ్లను ఏవిధమైన పురుగుమందుల అవశేషాలు లేకుండా తెలంగాణ మరియు ఏపి రాష్ట్రాల్లోని వినియోగదారులకు స్వచ్ఛమైన మామిడిపండ్లను ఎటువంటి కార్బైడ్ లేకుండా రెండురోజుల్లో సహజ సిద్ధంగా పండేవిధంగా 5 కేజీలు 500రూపాయలకే అందించటం గొప్పవిషయమని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ఉమ్మడి కృష్ణాజిల్లాలోని మెట్ట ప్రాంత రైతులు ఈ హైడెన్సిటీ ప్లాంటేషన్ విధానంలో అధిక లాభాలు పొందవచ్చని తెలియచేశారు. ఈ వ్యయసాయ క్షేత్రాన్ని సందర్శించాలనుకునే ఔత్సాహిక రైతులు కొరిటాల వెంకట గౌతమ్ ను 9121004598 అనే నెంబర్ నందు సంప్రదించగలరని పేర్కొన్నారు.



# ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

### సీఐ నాగేంద్రప్రసాద్

పెదన, మేజర్ న్యూస్‌బీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ఫలితాలు సందర్భంగా పట్టణంలో మరియు మండల పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని బందరు రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ హెచ్చరించారు. ఈ మేరకు పెదన పోలీస్ స్టేషన్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం చెలరేగే హింసలపై పోలీస్ వారి ముందస్తు హెచ్చరిక గా కృష్ణాజిల్లా ఎస్పి నయిమ్ అస్మి ఆదేశాను సారం చట్ట వ్యతిరేక పనులు నిర్వహించిననిబంధనలు ఉల్లంఘించిన వారికి తప్పదు బారి మూల్యం అన్నారు.2024 మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు సజావుగా,ప్రశాంతమైన వాతావరణంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, జరిగేందుకు సహరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున నా ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల కోడ్ సెక్షన్ 144 సీఆర్పీసి,పోలీస్ సెక్షన్ 30 అమలులో ఉన్నందున ఏ ప్రాంతంలో కూడా నలుగురు కన్న ఎక్కువ మంది ఒక్క చోట గుంపుగా ఉండరాదు అని తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా బహిరంగ సభలు,సమావేశలు,ర్యాలీలు నిర్వహించరాదు అని అన్నారు.ఉద్దేశపూర్వకంగా ప్రత్యర్థి పార్టీ నాయకులను కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం,సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వదంతులను పెట్టి ప్రచారం చేయడం నేరం...అలా రెచ్చగొట్టే విధముగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును.

అనుమతులు లేకుండా బాణాసంచ కాల్చుట నేరం,ఇతర పార్టీ అభ్యర్థులు కార్యకర్తల ఇంటి ముందు కవ్వించే విధముగా బాణసంచా కాల్చిన రెచ్చగొట్టిన చట్టపరంగా చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.ఉద్దేశపూర్వకంగా



సివిల్ తగాదాలను అడ్డుగా పెట్టుకొని చట్టవ్యతిరేకం రెండు వర్గాల మధ్య కానీ,రెండు పార్టీల మధ్య కానీ, గొడవలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలింగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.ప్రభుత్వ మద్యం షాపుల వద్ద బహిరంగ ప్రదేశాలలో కానీ మద్యం సేవించడం నేరం అలా మద్యం సేవించి గొడవలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.యువత ద్విచక్ర వాహనాల సైలెన్సర్ తీసి ఎక్కువ శబ్దం చేస్తూ, ప్రత్యర్థి నేతల రెచ్చగొట్టే విధముగా నడిపిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేయబడతాయని తెలిపారు.అనుమతులు లేకుండా ఎక్కువ శబ్దాలు వచ్చే డి జే సౌండ్స్ ఏర్పాటు చేయడం నేరం.. వేరే వర్గాల వారిని రెచ్చగొట్టే విధముగా సాహిత్యాలను పాటను పెట్టుట శిక్షార్హం అటువంటి వారిపై కేసులు నమోదు చేసి డి.జే సౌండ్ సిస్టం సీజ్ చేయబడును.ముందస్తు అనుమతులు లేకుండా గుంపులు గుంపులుగా చేరి ప్రజాజీవననికి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయి.

గ్రామాలలో ఎవరైనా అనుమానంగా తిరిగిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వెంటనే పోలీస్ వారికి సమాచారాన్ని ఇచ్చిన యెడల సదరు సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలు గౌప్యంగా ఉంచబడునుపైన తెలిపిన సూచనలను నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునుబిబిప్రజలందరు శాంతియుత వాతావరణంలో జీవనం సాగించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి ప్రజలందరూ శాంతి భద్రతల పరిరక్షణలో పొలిస్ వారికి సహకరించలని, వారు ముందస్తు సూచనలు పాటించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో పెదన ఎస్ ఐ టి. సూర్య శ్రీనివాస్ , టిడిపి, జనసేన, బిజెపి, వైఎస్ఆర్సిపి, అడ్మిన్లు, పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ ఎన్డీఏ కూటమిదే విజయం

ఫోటోరైటప్: 21ఎంటిఎం3

### చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం – గోపు సత్యనారాయణ

మచిలీపట్నం, మేజర్న్యూస్ : జగన్మోహన్ రెడ్డి తప్పిదాలతో అధిక శాతం పోలింగ్ తో ఓటర్లు జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారు అని తెలుగు దేశం పార్టీ కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ అన్నారు. మంగళవారం మచిలీ పట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో గోపు సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మొదటినుంచి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల నివ్వను అంటూ ప్రతి సభలోను చెప్పడం ద్వారా ప్రజలందరూ చైతన్య వంతులై పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అన్నారు. కొల్లు రవీంద్ర, వల్లభనేని బాలశౌరి ల విజయాన్ని జూన్ 4వ తేదీన ఆపడం ఎవరి తరం కాదు అన్నారు. ఎన్డీఏ




కూటమిరాష్ట్రంలో 150 స్థానాలు పైబడి గెలవ బోతోందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని అన్నారు. మచిలీ పట్నం పార్లమెంట్ ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి, వల్లభనేని బాలసౌరి, మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, కొల్లు రవీంద్ర లు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు మెచ్చి వారికి పెద్ద ఎత్తున ప్రజలు ఓట్లు వేశారన్నారు. జూన్ 4వ తేదీన వైసీపీకి ఫలితాలు అనుకూలంగా రాకపోతే పార్టీని ఏం చేస్తారో చెప్పాలి. జూన్ 9న జగన్మోహన్ రెడ్డి విశాఖలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారంటూ వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో చేసే ప్రచారానికి అర్థం లేదని, ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అండ్ కో మీద ఉన్న వ్యతిరేకతతోనే ఓటింగ్ శాతం పెరిగి రాష్ట్రంలో ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారు అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు నాయకులు, పామర్తి లక్ష్మణ్, ఆళ్ల మాధవ, వేముల శివాజీ, బడే రమణ తదితరులు పాల్గొన్నారు.

## 23వ హనుమజ్జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రిక, వాల్ పోస్టర్ అవిస్కరించిన ప్రముఖులు

హనుమాన్ జంక్షన్, మే 21, మేజర్ న్యూస్ : హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 27 నుండి జూన్ నెల 1 వ తేదీ వరకు ఆరు రోజులపాటు జరగనున్న 23 వ హనుమజ్జయంతి ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రిక ను, వాల్ పోస్టర్ ను మంగళవారం



ఉదయం ఆవిష్కరించారు. ముందుగా ఆహ్వాన పత్రిక లను ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామా చార్యులు, గొట్టిపాళ్ళ శ్రీనివాసా చార్యులు ఆహ్వాన పత్రికలను దేవుని పాదాలవద్ద ఉంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు అప్పన కనక దుర్గా ప్రసాద్, చలమలశెట్టి రమేష్ బాబు, నెరుసు భూషణం, ఇఓ కూచిపూడి శ్రీనివాస్, సుంకర సుభాష్ చంద్రబోస్, తాడి రంగారావు, మేడేపూడి రామమోహన్ రావు, కొండేటి కనక దుర్గారావు, వడ్డి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ స్టేషన్ దగ్గర

# మందుబాబు హంగామా

**-ఒళ్లంతా రక్తంతో కత్తి పట్టుకుని నడుచుకుంటూ స్టేషన్కు**

**-భయభ్రాంతులకు గురైన స్థానికులు**

చల్లపల్లి,మేజర్ న్యూస్ మే 21 : రక్త గాయాలతో ఉన్న వ్యక్తి మద్యం మత్తులో ఒంటిపై దుస్తులు లేకుండా పోలీస్ స్టేషన్కు వెళ్లి గలాటా సృష్టించిన వైనమిది. కత్తిపట్టుకుని కోమలానగర్ నుంచీ ప్రధాన సెంటర్ మీదుగా నడుచుకుంటూ వెళుతుంటే ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, మంగళవారం రాత్రి స్థానిక కోమలా ధియేటర్ సమీపంలో నివసిస్తున్న చిత్తుకాగితాలు ఏరుకుని జీవించే కుటుంబాలకు చెందిన ఈస్తర్ల శివ అనే వ్యక్తికి బంధువులతో గొడవ జరిగింది. గొడవలో శివకు గాయమవగా, మద్యం మత్తులో ఉన్న అతను వారిపై తిరగబడ్డాడు. ఒంటిపై రక్తగాయాలు చేసుకుని, ఒంటిపై దుస్తులు తీసివేసి కత్తి పట్టుకుని సెంటరుమీదుగా నడుచు కుంటూ పోలీస్ స్టేషన్ వెళ్లాడు. స్టేషన్లో కుర్చీలు విసిరికొట్టటంతోపాటు కుర్చీలో కూర్చుని హంగామా చేశాడు. పోలీసు సిబ్బంది అదుపుచేసే ప్రయత్నం చేస్తున్నా వినకుండా బయటకు వచ్చి రోడ్డుపై పడుకుని అరుపులు, కేకలు పెడుతూ బంధువులను బూతులు తిడుతూ నానా గలాటా సృష్టించాడు. బంధువుల సహాయంతో పోలీసులు అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. ఆసుపత్రిలోనూ వైద్యులకు సహకరించకుండా వారికి తలనొప్పిగా మారాడు.

గతంలో ఇదే వ్యక్తి మద్యం మత్తులో ప్రభుత్వాసుపత్రిలో హంగామా చేయటం, బ్లేడుతో కోసుకోవటం చేయటంతో వైద్యసిబ్బంది భయభ్రాంతులకు గురైన విషయం తెలిసిందే.



## అగ్నికుల క్షత్రియులకు బాలశౌరి బాసట

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం నియోజకవర్గంలోని రూరల్ ప్రాంతంలో ఉన్న కేపిటిపాలెం లోని మూడు కుటుంబాలకు మచిలీపట్నం జనసేన ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి చేయూత అందజేసారు. రూరల్ ప్రాంతంలో ప్రచారంలో భాగంగా మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర మరియు మచిలీపట్నం మండల జనసేన అధ్యక్షుడు గల్లా తిమోతి తో వెళ్లినప్పుడు అనారోగ్యంతో బాధపడుతున్న మూడు కుటుంబాల వ్యక్తులను చూసి చలించి తక్షణసాయంగా ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు లంకే లక్ష్మి భర్త లంకే మాణిక్యం, ఒడుగు నాంచారయ్య తండ్రి చిన్న వెంకన్న మరియు ఒడుగు ఏడుకొండలు తండ్రి వెంకన్న వెరసి మొత్తం 15000 రూపాయలు జనసేన మండలాధ్యక్షుడు మరియు పెదయాధర సర్పంచ్ గల్లా తిమోతి ద్వారా పింపించారు. ఈ కార్యక్రమంలో కే పిటిపాలెం సర్పంచ్ నాగ పోతురాజు, జనసేన నాయకులు నాగరాజు, దారపు రెడ్డి వెంకటేశ్వరరావు, బావి శెట్టి మురళి, కంచర్లపల్లి నాగబాబు, కేపిటి పాలెం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### అభయాంజనేయస్వామి ఆలయంలో

## 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ

హనుమాన్ జంక్షన్, మే 21, మేజర్ న్యూస్ : ప్రసిద్ది చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. మంగళవారం జరిగిన అన్న ప్రసాద వితరణకు హనుమాన్ జంక్షన్ అప్పనవీడు కు చెందిన మందలపు రాధాకృష్ణ, సులోచన పుణ్యదంపతులు సహకరించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు శృంగారం వెంకట శేష రామా చార్యులు దాతలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో కూచిపూడి శ్రీనివాస్ ఆలయ సిబ్బంది అర్చకులు సేవా బృందం వారు పాల్గొన్నారు.

## షష్ఠమ వార్షికోత్సవ శాంతి కళ్యాణ మహెూత్సవం

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం విశ్వబ్రాహ్మణ కాలనీలో స్వయంభూగా వెలసిన శ్రీ ముత్యాలమ్మ తల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మరియు వల్లి దేవసేన సమేత నాగ సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయం నందు షష్ఠమ వార్షిక మహెూత్సవాలు మంగళవారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో భాగంగా దేవతలకు గణపతి హెూమం, చండీ హెూమం, వడిబియ్యం కార్యక్రమాలు గత 19-5-2024, తారీకున మొదటి రోజు గణపతి హెూమం తో మొదలై 20-5-2024 రెండవ రోజున చండీ హెూమం వడి బియ్యం కార్యక్రమాలు చేశారు. 21-5-2024 మూడవరోజు బోనాలు బతుకమ్మ ఉత్సవాలు రీతిలో



మూడవరోజు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ముగింపు సందర్భముగా కార్యక్రమాల్లో చివరి రోజు అన్నదాన కార్యక్రమం గొప్పగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించి అన్నప్రసాదం స్వీకరించారు.